# ★ శు భ లే ఖ ★

రచన: "రావు"

"క్షమించండి పొరపాటు పడ్డాను"

"నేరము శిక్ష ఒకేపర్యాయం జరుగుతాయి కొన్ని సమయాల్లో. దాన్లో ఏంతేముంది!"

"నాకు మిగిలిందల్లా ఆ నాటి చేతి గాజుపెంకులు. ఈ నాటి శుభలేఖ!"

ఇప్పకి సరిగ్గా మూడేండ్లనాటి విషయం. అది నేను బి. ఎ రెండవ సంవత్సరం చదువుకొనే రోజులు మద్రాసులో. సరోజ నేను ఒకే క్లాసు. ఒకే గ్రూపు ఏ ముహూర్తాన ఒకరి నొకరు కలుసుకున్నామో కాని జన్మాంతర బాంధవ్యం లాగ స్నేహమయింది. ఒక్కొక్కదినం సరోజ క్లాసుకు ఆలస్యంగా వస్తే నాకు పాఠం వినిపించేదు కాదు, బెంచీమీద నా శరీరం వున్నప్పటికి కళ్ళన్ని కిటికీ లోంచి రోడ్డుమీదకు చూస్తుంటాయి, మనస్సు గాలిలో మేడలు కట్టేది వెయిటింగు రూములో కూర్చుని నా కోరికె చూస్తుండేది. సిగ్గుతో, జంకుతు అలాగే లోకాభిరామాయణం మాట్లాడే వాణ్ణి. సాయంకాలం కాలేజి విడిచి పెట్టాక సరోజను కలుసుకోకుండా వెళ్ళేవాణ్ణికాను శని ఆది వారాలలో ఎక్కువగంటలు సరోజయింట్లోనే గడిపేవాణ్ణి ఏదో యిద్దరం చదువుకుంటూ, క్లాసులోను ఎవరితో మాట్లాడేదికాదు మాట్లాడితే నాతోనే. సెక్రటరీ ఎలక్షనుకు సరోజ ఓటు నాకే ఇచ్చింది. పైగా తక్కిన ఆడపిల్లలచేతకూడ ఓట్లు ఇప్పించింది. కాలేజీలో ఎగ్జిబిషన్ జరిగినప్పుడు నేను కార్యదర్శిని సరోజ నా సహాయకార్యదర్శిణి నా పెయింగ్స్కు మొదటి బహుమానం వచ్చినప్పుడు నన్నెంతో అభినందించింది. నా దగ్గర చిత్రలేఖనం నేర్చుకుంటానని కూడా అంది. నేను మ దహాసంతో అన్నింటికి జవాబిచ్చేవాణి

పరీక్షలు దగ్గర కొస్తున్నాయి. ఒకరినుండి ఒకరు పొందబోతున్న ఎడబాటు - తలచుకుంటే నాకు ఏడుపు వస్తుండేది. లెక్చరర్లందరికి టీపార్టీ ఏర్పాటు చేశాం, ఆఖరురోజున ఫలహారానంతరం కొందరు నా స్నేహితులు, నేను ఉపన్యసించాం సరోజకూడ కగ్గువడుతూ కాసేపు మాట్లాడింది. సరోజమాట్లాడిన ప్రతిమాట నన్నే సంబోధించినట్లుంది. నేను అంతరార్థం చేసుకున్నా. మనిషికి మనిషికి ఎందుకు అపేక్షలు పెరుగుతాయో అని ఆలోచన్లోపడ్డా. అది ఆలోచించే సమయం కాదని వూరుకున్నా. అక్కడ నాకు కనపడిందల్లా సరోజ నేనే. మాయిద్దరి ఆకర్షణ సహజం అని గ్రహించా.

టీపార్టీ అయింది. మాలెక్చరర్లు ఒక్కొక్కరే నెమ్మదిగా జారుకుంటున్నారు, సంతోషంతో కొందరు, సంతాపంతో కొందరు మా స్నేహితులు వెళ్లుతున్నారు చీకటి పడింది, నైట్ వాచర్ హాస్టలు తలుపు వేస్తున్నాడు. మా వార్డెన్ నన్ను చూచాడు మేడమీదనుంచి క్రిందికి దిగివచ్చి "ఆమె ఎవరు? అన్నాడు

మా చెల్లి సరోజ అన్నా తడుముకోకుండా వార్డెన్ వెళ్ళాడు

"సరోజా! యీ రోజు మనకి జీవితంలో ఎంత ఉత్కృష్టమైనది."

"నిజంగానే ఇలాంటిదినాలు తిరిగి రావుకదా ప్రసాద్ యీ జన్మలో."

"గంగకొట్టారు సరోజా, భోజనానికి పోవాలి మరచిపోవుగదా సరోజ" సరోజ మాట్లాడవే తలవంచుకుంది నేనే "నమస్తే సరోజ వస్తానని బయలేరా, రెండడుగులువేసి నను పిలిచింది

ఏం.సరోజా! ఏమన్నాకావాలా అని అడిగా

ఏమిలేదుప్రసాద్, "నీ చేతిలో ఆమల్లెపూతంత (లెక్చరర్ గారు ఇచ్చింది) సౌరభం నన్నాకర్షించింది" అంది.

అయితే అదిగో సరోజా అని దండను సరోజకిచ్చా. నాకు సగందండ తుంచి యిచ్చింది

పరీక్షలయిపోయినాయి. సరోజ విశాఖపట్నం వెళ్ళింది నేను మా వూరు వచ్చా. అదొకగ్రామం ఏం తోచదు. ఎవరు స్నేహితులులేరు. ఎంత మరచిపోదామనుకున్నా వీలుగాకుంతా వుంది. సరోజ ఎప్పుడు నా కళ్లలోనే ఆడుతుంది. ఆముంగురులు, ఆ ఎర్రని పెదవులు వద్దన్నకొద్ది నా కళ్ళల్లో మెదల్తున్నాయి. మనస్సులో అనేక రకాల ఆలోచల్ను యుద్ధాలు చేస్తున్నాయి ఏ ఆలోచన చివరికి గెలిచేట్టులేదు.

ఒకరోజున ఉత్తరం వ్రాశా ప్రియ సరోజా! అని జవాబు వచ్చింది ప్రియ సోదరా! అని.

తెలుగు సంవత్సరాది పండుగకు కామకగా రవీంద్రుడు వ్రాసిన "పోస్టాఫీసు" నాటకం బహుమతిగా పంపా - ఉత్తరంకూడా వ్రాశా ప్రియ సరోజాఅని మరోసారి. జవాబులో "ప్రియసోదరా! మీ ఉగాది కామకను సంతోషంగా అంగుకున్నా" నని వ్రాసింది.

నాకేం భలా మనస్సు ఏమేమో ఆలోచించటం మొదలెట్టింది. అలాంటి సంఘటన అంతవరకు జరగలే బయల్దేరా విషయం తేల్చుకొద్దామని విశాఖపట్నం చేరా. హోటల్లో భోజనమయ్యాక నెమ్మదిగా రిక్షాలో సరోజ యింటికెళ్ళా. ఏం క్రొత్త అనిపించలేదుకాని ఎన్నో యుగాల తర్వాత కలుసుకున్నట్లుంది సరోజను వాళ్ల అమ్మ నాన్న నన్ను చాల మర్యాదగా ఆహ్వానించారు, చాల గౌరవం చూపారు. నా మనస్సులో రాబొయ్యే ఆనందానికి మొదటిమెట్టనిపించింది. నాఆనందం అంచుల్ను దాటిపోయింది. మధ్యాహ్నం 'ఫలహారం సరోజే స్వయంగా యిచ్చింది. ఒకటి రెండుసార్లు ఆ సుందర విగ్రహాన్ని నా కళ్ళల్లోకి దింపుకున్నా సాయంత్రం సినిమాకు వెళ్ళుదాం సరోజే అన్నా. అనుమానించకుండా "సరేప్రసాద్" అంది.

సినిమాలో బాక్సులో కూర్చున్నాము నా మనస్సు ఆనందసాగరంలో ఓలలాడింది. ఆట యింకా అరగంటలో అయిపోతుంది. ఒకసారి సరోజవంక చూచా ముంగురులు చెదిరి గాలిలో అల్లలాడుతు నన్ను సర్దమని ఆహ్వానిస్తున్నట్లున్నాయి కొంచెం భయంవేసింది. మనస్సురెండు రకాలుగా బోధిస్తున్నది అవకాశం వృధాచేసికోకు తొందరపడకు అని ఏమన్నా అనుకొంటుందేమోనని అనిపించింది అనుకుంటే అనుకుంది అటో ఇటో తేల్చాలనుకున్నా - ధైర్యం తెచ్చుకున్నా.

సరోజ! ఒక్కమాట చెప్పనా- ఏమి అనుకోవుగదా అన్నా, సరోజ ప్రశాంతంగా విని మౌనంగా కూర్చుంది.

మౌనమే అంగీకారమనుకున్నా సంతోషంతో సరోజా నన్ను గ్రహించవాఅన్నా అప్రయత్నంగా నా పెదిమలు సరోజ పెదిమల్ని కలపబోయినాయి. చెదిరిన ముంగురులు నాచేతులు సర్ద బోయినాయి.

"చట్"మని వినబడింది హాలులో నిశ్శబ్దంలో ఈ శబ్దంకూడ లీనమైపోయింది క్రిందబడ్డ కళ్ళజోడుతోపాటు పగిలిన సరోజ చేతిగాజులు కూడ తగిలాయి. ఆ ముక్కల్ని జేబులోవేసుకున్నా

సరోజ పమిట సర్దుకుంటూ లేచి నమస్తే అంటూ పోయింది, నేను వెంబడించా క్షమాపణ కోరుదామని రిక్షాఎక్కి వెళ్ళింది అలాగే మాట్లాడకుండా

మా వూరికి చేరా నిరాశతో ఆ సినిమాలోని విషాద సంఘటనే నన్ను కలవర పరించింది.

తెగించి వుత్తరంలో "ప్రియమైన సరోజ! క్షమించు పొరపాటు పడ్డాను, చనువుగా మాట్లాడినంతమాత్రాన ప్రతి స్త్రీ ఆరాధ్య దేవతై వరాలివ్వదు అని స్పష్టంగా గ్రహించగలిగాను" అని వ్రాశా.

"ప్రియ సోదరా! నేరము శిక్ష ఒకే పర్యాయం జరుగుతాయి కొన్ని సమయాల్లో దాన్లో వింతేముంది "అని వ్రాసింది జవాబులో యింకా శుభలేఖకూడా వుంది. అది వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రిక.

సరోజకు పెండ్లి ఇంకా కాలేదు. నాతోనే చదువుతున్న మోహన్‌ను వరించింది సరోజ అని గ్రహించా.

పోనీలే, నేను విచారంగా వుంటే ఏమిలాభం అనుకున్నా - ఏమి సంబంధం అనుకున్నా నాకు మిగిలిందల్లా ఆనాటి సరోజచేతి గాజుపెంకులు. ఈనాటి పెండ్లి శుభలేఖ.